# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

శనివారం | 28 సెప్టెంబర్ 2024 | పేజీలు 8


## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోస్టర్లు బ్యాన్



హైదరాబాద్ పెన్ పవర్:గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అడ్వర్టైజింగ్ పోస్టులు, యాడ్స్ పై జీహెచ్ఎంసీ కమిషనర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి గోడలపై అనుమతి లేకుండా పోస్టర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆమ్రపాలి హెచ్చరించారు. GHMC పరిధిలో వాల్ పోస్టర్లను శుక్రవారం నుంచి పూర్తిగా బ్యాన్ చేశారు. పర్మిషన్ లేకుండా పోస్టర్లు అంటిస్తే జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. గోడలపై సినిమా

-2 లో

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది.. హైదరాబాద్‌లోని పొంగులేటి ఇల్లు, అనుచరులు, వ్యాపార కార్యాలయాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి.. మొత్తం 16చోట్ల ఏకకాలంలో కొనసాగుతున్న సోదాలు..పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాపారాలపైనే దృష్టి సారించిన ఈడీ అధికారులు.. జూబ్లీహిల్స్ పొంగులేటి ఇంటి వద్ద సీఆర్‌పిఎఫ్ బలగాలతో సోదాలు నిర్వహిస్తున్నారు.. గత ఎన్నికల సమయంలోను పొంగులేటి ఇంటిపై దాడులు నిర్వహించారు.. ప్రస్తుతం జరుగుతున్న ఈడీ రైడ్స్‌పై పొంగులేటి ఇంకా స్పందించలేదు.. ఈడీ రైడ్స్ హిమాయత్ సాగర్, ఫామ్ హౌస్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో కొనసాగుతున్నట్టు సమాచారం..

మంత్రి పొంగులేటి నివాసంలో ఈడీ సోదాలు..



# పొంగులేటి నివాసంలో... ఈడీ సోదాలు

### ఆరునెలల క్రితం ఈసీఐఆర్ నమోదు చేసిన ఈడి..

- రూ.650 కోట్ల టిడిఎస్ కుంభకోణంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబం..
- మూడు బోగస్ కంపెనీల ద్వారా టీడీఎస్‌లో అవకతవకలకు పాల్పడిన పొంగులేటి కంపెనీ..
- ఢిల్లీ నుండి వచ్చిన బృందాలు ఏకకాలంలో 16 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు..
- పొంగులేటి ఇంట్లో 13 గంటలకు పైగా కొనసాగుతున్న సోదాలు.. రాత్రి 9 గం.కూ కొనసాగుతున్నాయి..
- పొంగులేటి కుటుంబసభ్యుల అందరి నివాసాల్లో ఈడీ సోదాలు..
- పొంగులేటి నివాసంలో డబ్బులు లెక్కించడానికి రెండోసారి కౌంటింగ్ మిషన్ తీసుకెళ్లిన ఈడీ..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద సిఆర్‌పిఎఫ్ బలగాల బందోబస్తుతో ఈడీ సోదాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో సుమారు 13 గంటలుగా ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.. లగ్జరీ వాచ్‌ల కుంభకోణం నేపథ్యంలో అధికారులు ఈ సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని పొంగులేటి నివాసం, రాఘవ కన్‌స్ట్రక్షన్ ఎండీ, డైరెక్టర్‌ల ఇళ్ళలో కార్యాయాల్లో సోదాలు జరుగుతున్నాయి.. రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన జీఎస్టీ, ఐటీ చెల్లింపులపై ఈడీ ఆరా తీస్తున్నారు.. పొంగులేటి కుమారుడు హర్షారెడ్డి సంపాదనపై ప్రత్యేక దృష్టి సారించింది.. గతంలో ఖరీదైన వాచ్‌లను బిట్‌కాయిన్ రూపంలో కొనుగోలు చేయడంతో సోదాలు చేసిన ఐటీ.. ఆయన ఇల్లు, ఫామ్‌హౌజ్‌తో పాటు, పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన కుమారుడు హర్ష రెడ్డికి కస్టమ్స్ అధికారులు నోటీసులు జారీచేశారు.. సింగపూర్ నుంచి చెన్నై పోర్టుకు ఖరీదైన వాచ్‌లు వచ్చినట్లు గుర్తించారు. అలోకం నవీన్ కుమార్ మధ్యవర్తిగా ఫహెర్దీన్ ముబీన్ నుంచి వాచ్‌లను హర్షారెడ్డి కొనుగోలు చేసినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. విచారణలో అలోకం నవీన్ రూ.100 కోట్ల విలువైన వస్తువులు స్మగ్లింగ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై మనీలాండరింగ్ సహా మరో కేసు నమోదు చేసిన ఈడీ విచారణ చేపట్టింది.

## వక్ఫ్‌బోర్డు పేరిటి "ప్రైవేటు" భూములు సైతం..

# "నిషేదిత" జాబితాలో..

- అధికారుల అనాలోచిత నిర్ణయాలతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు..
- సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లామన్న ఎస్ఆర్ఓ..
- 10-15 రోజుల్లో పరిష్కరిస్తామని కుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు..

-2 లో



కుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఓకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు..

- వక్ఫ్‌బోర్డు భూములతో పాటు.. ప్రైవేటు భూములు నిషేదిత జాబితాలో పెట్టిన తెలంగాణ సర్కారు..!
- స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జోక్యంతో ప్రజా సమస్య పరిష్కరించాలని బీజేపీ డిమాండ్..
- వక్ఫ్‌బోర్డు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని బీజేపీ నేత ఆకుల సతీష్ ఎస్ఆర్‌వోకి విజ్ఞప్తి..
- వక్ఫ్‌బోర్డు రిజిస్టార్ ఇచ్చిన ఉత్తర్వులంటూ..! 172 ఎకరాలు క్రయవిక్రయాల నిషేధంపై వినతిపత్రం..
- నిషేధిత జాబితాలో ఉన్న 168 సర్వే నెంబర్‌లలో ప్రవేటు భూములను మినహాహించాలి..
- తక్షణమే పట్టాభూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలి..

## బీజేపీ, బీఆర్ఎస్,కుట్రలో భాగంగానే పొంగులేటిపై ఈడీ రైడ్స్



హైదరాబాద్ పెన్ పవర్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై జరిగిన ఈడీ దాడులపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల లోపాయికారి ఒప్పందంలో భాగంగానే రాష్ట్రంలో ఈడీ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై జరిగిన ఈడీ రైడ్స్ ఈ కుట్రలో భాగమేనని అన్నారు. 2014లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి 96 శాతం ప్రతిపక్షాల మీదనే దాడులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాజకీయ లబ్ధి పొందడానికి ప్రతిపక్ష పార్టీల నేతలపై బీజేపీ అక్రమ కేసులు బనాయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-2 లో

# వక్ఫ్‌బోర్డు పేరిటి "ప్రైవేటు" భూములు సైతం.. "నిషేదిత" జాబితాలో..



కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహాశీల్దార్‌కి బీజేపి వినతిపత్రం..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** కుత్బుల్లాపూర్‌లో వక్ఫ్‌బోర్డు భూములతో పాటు..! ప్రైవేటు భూములను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చడం వలన..! క్రయవిక్రయాల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఏం చేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. కుత్బుల్లాపూర్‌లో సర్వే నెంబర్ 58 నుండి 226 వరకు వక్ఫ్‌బోర్డు ఉత్తర్వుల మేరకు..! దాదాపు 168 సర్వే నెంబర్‌లను, ఒక్కో సర్వే నెంబర్‌లో 41 గుంటల చొప్పున నిషేధిత జాబితాలో పెట్టడం చట్ట విరుద్ధమంటూ బీజేపీ ఆరోపించారు.. వక్ఫ్‌బోర్డు గెజిట్ నోటిఫికేషన్ లేకుండానే, మొత్తం సర్వే నెంబర్‌లు ఎన్ని..? వాటి విస్తీర్ణం ఎంత..? అనే విషయంపై..! కనీసం రెవెన్యూ అధికారుల నుండి సరైన సమాచారం లేకుండానే..! వక్ఫ్‌బోర్డ్, రిజిస్టార్ ఇచ్చిన ఉత్తర్వులు అంటూ..! 172 ఎకరాల పట్టా భూముల్లో అమ్మకాలు, కొనుగోలు నిషేధించడం అనాలోచిత నిర్ణయమని బీజేపీ నేత ఆకుల సతీష్ విమర్శించారు.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని..! తక్షణమే నిషేధిత జాబితాలో ఉన్న ప్రైవేటు సర్వే నెంబర్ భూములను ఆ జాబితా నుంచి తక్షణమే తొలగించాలని,కుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఓ సురేందర్‌కి బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు.. మరో వినతిపత్రం కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసినట్లు ఆకుల సతీష్ తెలిపారు..

## వక్ఫ్‌బోర్డు ఉత్తర్వులు 05-14 ఎకరాలు మాత్రమే.

ఆకుల సతీష్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలో వక్ఫ్‌బోర్డు ఉత్తర్వులు (తెలంగాణ వక్ఫ్‌బోర్డు F.No:S-28/Govt/2020/supp,date 06-08_2024) ప్రకారం ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ తెలంగాణ,వక్ఫ్‌బోర్డు (F.no:S-49/SLR/2017) ప్రకారం స్థానిక కుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఓ సర్వే నెంబర్ 58 నుంచి 226 వరకు ప్రతి సర్వే నెంబర్‌లో 41 గుంటలు చొప్పున నిషేదిత జాబితాలో (C & IG Memo. Nog2/5276//2/021) పెట్టడం వల్లన..సుమారు 168 సర్వే నెంబర్‌లలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సతీష్ అన్నారు అంతేకాకుండా వక్ఫ్‌బోర్డు ఉత్తర్వుల ప్రకారం 05-14 ఎకరాలు మాత్రమే కనిపిస్తుందని..! రెవెన్యూ రికార్డుల ప్రకారం కుత్బుల్లాపూర్ మండల్‌లో 34 ప్రదేశాల్లో 41 ఎకరాలు ఉన్నట్టుగా స్పష్టమవుతుందని బీజేపీ నేతలు అన్నారు. వక్ఫ్‌బోర్డు ఉత్తర్వుల్లో ఏ సర్వే నెంబర్‌లలో ఎంతెంత భూమి ఉన్నదో స్పష్టంగా పేర్కొనకపోవడమే ఇందుకు కారణమని బీజేపీ నేత ఆకుల సతీష్ అన్నారు.. తక్షణమే ప్రజల సమస్యను పరిష్కరించడానికి ఎస్ఆర్ఓ చొరవ చూపాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్, పులి బాల్‌రాజ్, అమలేశ్వరి, ఆంజనేయులు , శ్యామ్ కిరణ్ రెడ్డి, అరుణ్, చందు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, గోపి తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీని అవమానపరిచింది: మంత్రి పొన్నం



**హైదరాబాద్ పెన్ పవర్:**రవీంద్రభారతిలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జరిగాయి. తెలంగాణ తొలిదశ ఉద్యమంలోనే బాపూజీ తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఏర్పడేంత వరకు తాను ఎలాంటి పదవి తీసుకొనని చెప్పిన నాయకుడిని గత ప్రభుత్వం అవమానపరిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన అంత్యక్రియల సమయంలో అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎవరూ హాజరుకాలేదన్నారు. పద్మశాలి కులానికి చెందిన వారు రాజకీయాల్లో పెద్దగా లేరని.. ఈ విషయంలో కుల సంఘాల నేతలు ఆలోచించాలన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీని ఎవరూ సపోర్ట్ చేయకపోయినా .. ఆయనకు ఎవరూ అవకాశం ఇవ్వకపోయినా.. ఆయనే అవకాశాను ఎతుక్కుంటూ గొప్పనాయకుడు అయ్యారని మంత్రి తెలిపారు. బాపూజీ వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానన్నారు. సిరిసిల్ల చేనేత చీరలు ఆపేస్తారని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నారని.. తమ ప్రభుత్వం చేనేత వస్త్రాలను వాడేందుక కట్టుబడి ఉందన్నారు.

# హిందూ సమాజాన్ని ఐక్యతను దెబ్బ తీసే కుట్ర



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుపతి లడ్డు వివాదంపై కేంద్రం సీరియస్ గా ఉందన్నారు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్. లడ్డు మాత్రమే కాదు భక్తులు ఇబ్బందిపడ్డారన్నారు. సనాతన ధర్మ స్థాపన కోసం గతంలోనే బోర్డు ఏర్పాటు కావాల్సిందన్నారు. హిందూ సమాజాన్ని ఐక్యతను దెబ్బ తీసే కుట్ర జరుగుతోంది.. తిరుపతి లడ్డూ కల్తీ పై సమగ్ర విచారణ జరిపించాలన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీజేపీనే అన్నారు బీజేపీ ఎంపీ అర్వింద్. కష్టపడి పనిచేస్తే వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని చెప్పారు. బీఆర్ఎస్ కు కుక్క కూడా ఓటేయదన్నారు అర్వింద్. హైడ్రా కూల్చివేతలు సెలెక్టివ్ గా కాకుండా సెక్యులర్ గా ఉండాలన్నారు. కులం, మతం, ప్రాంతం వంటి బేధాలు చూడొద్దని అన్నారు. హైడ్రాను జిల్లాలకు విస్తరించాలన్నారు. వరి కోతలు మొదలు కాకముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## బీజేపీ, బీఆర్ఎస్,కుట్రలో భాగంగానే పొంగులేటిపై ఈడీ రైడ్స్

- మొదటి పేజి తరువాయి

బీజేపీ అక్రమ కేసులను మేం రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఇక, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా గురించి మాట్లాడుతూ.. హైడ్రా కూల్చివేతల వల్ల నష్టపోతున్న పేదలను ఆదుకుంటామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. రుణమాఫీపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీపై హరీష్ రావు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోస్టర్లు బ్యాన్


- మొదటి పేజి తరువాయి

పోస్టర్లు, వాల్ రైటింగ్స్ నిషేధిస్తున్నట్లు ఆమ్రపాలి తెలిపారు. సినిమా పోస్టర్లు, వ్యాపార ప్రకటనలకు సంబంధించిన పోస్టర్లు అనుమతి లేకుండా వేయడాన్ని నిషేధించారు. సినిమా పోస్టర్లు కూడా అంటించి రాదని నిబంధనలు జారీ చేశారు. ఈ మేరకు త్వరలో లోకల్ ప్రింటర్స్ తో మాట్లాడి డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు పంపనున్నారు.

# ఆదివారం మూసీలో కూల్చివేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో మూసీ నది ప్రక్షాళన దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. తాజాగా.. మూసీ రివర్ బెడ్ ఏరియాలో ఉన్న నిర్మాణాలను అధికారులు సర్వే చేసి పరిశీలించారు. పాతబస్తీలోని ఛాదర్ ఘాట్, మూసానగర్, శంకర్ నగర్ ఏరియాల్లో కూల్చివేసే నిర్మాణాలకు మార్క్ చేశారు. దీంతో అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు.గొల్కొండ ఏరియాలోని మూసీ నది పరివాహక ప్రాంతాల్లోనూ అధికారులు సర్వే నిర్వహించారు. కూల్చాల్సిన నిర్మాణాలను గుర్తించి.. మార్క్ చేశారు. మొత్తం 25 బృందాలు సర్వేలో పాల్గొన్నాయి. అతి త్వరలోనే మార్క్ చేసిన నిర్మాణాలను కూల్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే.. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలను ఒప్పించి.. వారికి వేరేచోట డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి ఖాళీ చేయించాలని అధికారులు ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.మూసీ నది వెంబడి రెవెన్యూ శాఖ నిర్వహించిన తాజా సర్వేలో.. నదీ గర్భంలో 2,116 నిర్మాణాలు, బఫర్ జోన్‌లో మరో 7,850 నిర్మాణాలు ఉన్నట్లు తేలిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మూసీ రివర్ ఫ్రంట్ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లలో పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేస్తున్నారు. నది ఒడ్డున ఉన్న నివాసాల నుండి ఖాళీ చేసే ప్రజలకు వసతి కల్పించడానికి ప్రభుత్వం నగరంలోని వివిధ






ప్రాంతాల్లో దాదాపు 16,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించిందని ఆఫీసర్లు చెబుతున్నారు.మొదటి దశలో మూసీ నదీగర్భంలో ఉన్న 1,600 ఆక్రమిత ఇళ్లను తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అక్కడి నివాసితులను తరలించనున్నారు. బఫర్ జోన్‌లో నివసిస్తున్న వారికి న్యాయమైన పరిహారం, భూసేకరణ, పునరావాసం, పునరావాస చట్టం 2013లో పారదర్శకత హక్కుకు అనుగుణంగా వారి నిర్మాణాలకు పరిహారం అందుతుంది.డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు.. అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు బుల్డోజర్లను రివర్ ఫ్రంట్ ప్రాంతానికి తరలించడం ప్రారంభించారు. శనివారం సాయంత్రానికి అంతా సిద్ధం చేసి.. ఆదివారం కూల్చివేతలు చేపట్టే అవకాశం ఉంది. ఏకకాలంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల రెవెన్యూ శాఖకు చెందిన బృందాలు.. మూసీ నది వెంబడి నిర్మాణాలను సర్వే చేయడం ప్రారంభించి.. అక్రమ కట్టడాల్లో నివాసముంటున్న ప్రజలను ఇంటింటికీ సర్వే చేసి ఖాళీ చేయించేలా చర్చలు జరిపారు.రివర్ ఫ్రంట్‌లోని ప్రజలను.. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు తరలించిన తర్వాతే కూల్చివేత ప్రక్రియ ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. బఫర్ జోన్‌లోని ప్రజల పునరావాసం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని.. స్పష్టమైన హక్కు పత్రాలు ఉన్న వారికి 2013 చట్టం ప్రకారం తగిన పరిహారం చెల్లిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.రదలు ఎక్కువగా వచ్చినప్పుడు జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లు ఓపెన్ చేసినప్పుడు కొంతమందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తుంటారు.చాదర్ ఘాట్ ప్రాంతంలో ఉండే శంకర్ నగర్, మూసారం బాగ్ లోని కొన్ని బస్తీల్లో చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇళ్లలోకి నీరు చేరుతున్న పరిస్థితి ఉంది. అయితే, మూసీ నుంచి 50 మీటర్ల వరకు బఫర్ జోన్ ఉంటుంది. బఫర్ జోన్, రివర్ బెడ్ లోనూ ఉండే ఇళ్లు అన్నింటినీ తొలగించనున్నారు. ఆ తర్వాత మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ ను చేపట్టనున్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో వరదలు ముంచెత్తినా.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా.. ఈ పనులు చేస్తున్నట్లు రేవంత్ సర్కార్ తెలిపింది.

# 500 కోట్ల పెరుగుదలపై విజిలెన్స్ గురి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సెక్రటేరియేట్ నిర్మాణానికి ఖర్చు ఎంత? అంచనాలను అప్పటి ప్రభుత్వం అమాంతంగా పెంచేసిందా? నిర్మాణానికి 1000 కోట్లు దాటేసిందా? ఐటీ సామాగ్రికి సైతం అదనంగా ఖర్చు చేసిందా? ఆ ఖర్చుని చూసి అధికారులు నోరెళ్లబెట్టారా? తాజాగా అందుకున్న సమాచారం మేరకు విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.బీఆర్ఎస్ పార్టీకి కష్టాలు రెట్టింపు అవుతున్నాయి. ఓ వైపు కాళేశ్వరం.. ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్ల అంశం.. మరోవైపు వరంగల్ టిమ్స్ నిర్మాణంపై విచారణలు జరుగుతున్నాయి. ఈ జాబితాలోకి తెలంగాణ సెక్రటేరియేట్ చేరిపోయినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతున్నట్లు తెలుస్తోంది.దీనికి సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొన్ని విషయాలను బయటపెట్టింది. అవినీతిని ఎంత అందంగా చేయాలో గత ప్రభుత్వాన్ని చూస్తే తెలుస్తుందని పేర్కొంది. సచివాలయం నిర్మాణం రూ.617 కోట్ల అంచనా వేసి మొదలుపెట్టింది గత కేసీఆర్ సర్కార్. నిర్మాణం పూర్తి అయ్యేనాటికి దాన్ని అమాంతంగా పెంచేసింది. రూ.617 కోట్ల నుంచి 1,140 కోట్ల రూపాయల వరకు అంచనాలు పెంచి ఖర్చు చేసినట్టు ప్రస్తావించింది.సెక్రటేరియేట్‌లో ఐటీ పరికరాల కొనుగోళ్ల కోసం తొలుత 181 కోట్ల రూపాయలు అంచనా వేసి దాన్ని 361 కోట్లకు పెంచినట్టు పేర్కొంది. అటు సచివాలయం నిర్మాణం కోసం అంచనాల కంటే ?523 కోట్లు, ఐటీ పరికరాల కొనుగోలుకు అంచనాల కంటే ?180 కోట్ల రూపాయల అధిక ఖర్చు చేసిందని ప్రస్తావించింది. ఈ భాగోతంపై విజిలెన్స్ నిగ్గు తేల్చనుంది.

అవినీతి ఎన్ని రకాలుగా అవినీతి చేయవచ్చో ఆ పార్టీకి తెలుసని తెలిపింది. వారి అవినీతి అనుభవంతో అసంబద్ధ ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించింది. బీఆర్ఎస్ అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు ప్రజా ప్రభుత్వంపై అసంబద్ధ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని దుయ్యబట్టింది. మరి విజిలెన్స్ విచారణలో ఇంకెన్ని విషయాలు బయటపడతాయో చూడాలి.

# బీసీల గణన తర్వాతే ఎన్నికలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా కులగణన చేపయాలని పట్టుబడుతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇప్పటి వరకు ఆ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. స్థానిక సంస్థలు ఎన్నికలు తరుముకొస్తున్న వేళ దీనిపై ప్రభుత్వం ఏం చేయబోతోందనే చర్చ అయితే నడుస్తోంది. ఇలాంటి టైంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నింటిపై చాలా మందిలో ఉన్న అనుమానాలపై క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్కు అనుగుణంగా సమగ్ర కులగణన, బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై జరిగిన ఈ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కులగణనకు సంబంధించిన ప్రకటన వస్తుందని అన్నారు.తెలంగాణలో బీసీలకు అండగా ఉండటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు మహేష్‌గౌడ్. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే కొన్ని అమలు చేసింది. కీలకమైన కులగణనకు సంబంధించిన గైడ్‌లైన్ మూడు నాలుగు రోజుల్లో రానున్నాయని తెలిపారు. అవి పూర్తి అయిన తర్వాత బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ల అంశాన్ని తేలుస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారని కూడా చెప్పేశారు.త్వరలోనే బీసీ సంఘాలను సీఎం వద్దకు తీసుకెళ్తానని మహేష్ మాట ఇచ్చారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి కావాల్సిన డిమాండ్లు, అన్నీ కూడా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్దామన్నారు. అంతే కాకుండా కుల గణన పూర్తైన తర్వాత నిజాం గ్రౌండ్స్‌లో సభ పెట్టి సీఎం రేవంత్‌ను సన్మానిద్దామని పిలుపునిచ్చారు. పార్టీ పదవుల్లో, ప్రభుత్వం పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు. కర్ణాటకలో, బిహార్‌లో అధికారంలో ఉన్నప్పుడు కుల గణన చేసి చూపించామన్నారు. ఇప్పుడు తెలంగాణలో కూడా చేసి చూపిస్తామని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లు, ఇతర సమస్యలపై ఓవైపు నుంచి కృష్ణయ్య పోరాటానికి



సిద్ధమవుతున్నారు. అదే టైంలో బీఆర్ఎస్ కూడా ఒత్తిడి తీసుకొస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తోంది. బీసీ సమస్యలు పరిష్కరించి కృష్ణయ్య లాంటి వ్యక్తిని పార్టీలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. బీసీలు తమవైపే ఉండేలా ప్లాన్ చేస్తోంది. అందుకే ఆయన వద్దకు రాయబారం కూడా పంపించారు. రెండు రోజుల క్రితం వైసీపీకి రాజీనామా చేసిన కృష్ణయ్యతో మల్లు రవి సమావేశమయ్యారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇటు బీఆర్ఎస్‌కి కూడా అవకాశం ఇవ్వండా ఉండేలా ప్లాన్ చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల లోపు కుల గణన పూర్తి చేసి సంపూర్ణ ఆధిపత్యం సాధించాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోంది. అందుకు తగ్గట్టుగానే వచ్చే వారంలో కులగణనకు సంబంధించిన కీలక ప్రకటన చేయనుంది.

# ఆలయాల్లో తనిఖీలు

## ఐదు ఆలయాల్లో శాంపిల్స్ సేకరణ



హైదరాబాద్ పెన్ పవర్: తిరుమల శ్రీవారి లడ్డూల తయారీలో వినియోగించే నెయ్యి నాణ్యతపై వివాదం నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ అప్రమత్తమైంది. ప్రసాదాల తయారీ నాణ్యతపై భక్తులకు క్లారిటీ ఇవ్వడంతో పాటు అసలు వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్రంలో వివిధ ఆలయాలకు సంబంధించిన లడ్డూ , పులిహోర ప్రసాదాన్ని పరీక్షించేందుకు దేవాదాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే రెండు రోజులుగా రాష్ట్రంలోని నాలుగు ప్రముఖ ఆలయాల్లో లడ్డూ, ఇతర తీర్థ ప్రసాదాలకు సంబంధించిన క్వాలిటీ టెస్ట్ చేసేందుకు యాక్షన్ స్టార్ట్ చేసింది. ఆలయాల్లో తీర్థ ప్రసాదాలకు వినియోగించే నూనె, నెయ్యి, పప్పులు, పల్లీలు, యాలకుల పొడి, జీడిపప్పు, బూంది, చక్కెర తదితర ముడి పదార్థాలకు క్వాలిటీకి సంబంధించిన టెస్టులు చేస్తోంది. ఫుడ్ సేఫ్టీ అధికారులను రంగంలోకి దించగా.. జిల్లాల్లో ఎంపిక చేసిన ఆలయాల్లో సంబంధిత ఈవోల ఆధ్వర్యంలో వాళ్లు టెస్టులు చేసి శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఈ మేరకు వాటి శాంపిల్స్ ను హైదరాబాద్ లోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్కు తరలించి, టెస్టులు నిర్వహిస్తున్నారు. దేవాదాయ శాఖ ఆదేశాలతో రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ అధికారులు మొదట రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. ప్రముఖంగా నిత్యం లక్షలాది మంది తరలి వచ్చే వేములవాడ రాజరాజేశ్వర ఆలయం, యాదగిరిగుట్ట నరసింహస్వామి దేవస్థానం, భద్రాచలం రాములోరి గుడి, బాసర సరస్వతీ ఆలయం, ఓరుగల్లు ఇంద్రకీలాద్రిగా పేరుగాంచిన భద్రకాళి ఆలయాలను మొదటి దశలో ఎంపిక చేసి రెండు రోజుల పాటు తనిఖీ చేశారు. ఈ మేరకు తీర్థ ప్రసాదాలు తయారు చేసే విధానాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించారు. ప్రసాదాల తయారీకి వినియోగిస్తున్న పాల నుంచి ఇతర ముడి సరుకులను పరిశీలించి, వాటి శాంపిల్స్ సేకరించారు. వాటిని వివిధ క్వాలిటీ టెస్టుల కోసం హైదరాబాద్ లోని ల్యాబ్ కు పంపించగా.. నాలుగైదు రోజుల్లో వాటిపై పూర్తి నివేదిక వచ్చే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. కాగా వరంగల్ లోని భద్రకాళి ఆలయాన్ని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి తనిఖీ చేశారు. వాస్తవానికి భద్రకాళి ఆలయానికి భోగ్(బీహెచ్ఓజీ) సర్టిఫికేట్ ఉంది. నాణ్యత ప్రమాణాలతో కూడిన ముడి సరుకులను వినియోగించడంతో పాటు ప్రసాదాలు తయారు చేసే ప్రదేశంలో కూడా పరిశుభ్రత పాటించే ఆలయాలకు భారత ప్రభుత్వ ఆహార పరిరక్షణ ప్రమాణాల అధికారిక సంస్థ ఈ సర్టిఫికేట్ ఇస్తుంది. భోగ్ సర్టిఫికేట్ ఉన్న భద్రకాళి ఆలయంలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేదని టెంపుల్ ఆఫీసర్లు చెబుతున్నారు. ఈ సర్టిఫికేట్ లేని ఆలయాల్లో కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి, శాంపిల్స్ సేకరించగా.. ఈ నెలాఖరు వరకల్లా పూర్తి నివేదికలు వస్తాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది..?




హైదరాబాద్ పెన్ పవర్: అధికారం కోల్పోయిన తర్వాత ప్రజలతో పనేం ఉన్నాదన్నట్లు ప్రధానమైన నేతలు అంతా సైలెంట్ అయిపోయారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు తప్పించి మిగిలిన నేతలు భూతద్దం పెట్టి వెదికినా క్షేత్రస్థాయిలో కనిపించడం లేదట.. అధినేత కేసీఆర్తో సహా బీఆర్ఎస్ నేతలు బయటకి ఎందుకు రావడం లేదు. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతలకు ఏ పనిలేకుండా పోయిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వాన్ని అనుక్షణం కనిపెడుతూ ప్రజలకు రక్షణగా నిలవాల్సిన బీఆర్ఎస్ నేతలు ఆ పనిచేయడం లేదన్న విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. అధికారం గల్లంతై 9 నెలలు అవుతున్నా? నూటికి 90 శాతం మంది బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో కనిపించడం లేదనే వ్యాఖ్యలే వినిపిస్తున్నాయి. ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్రావు పర్యటనల్లో హడావుడి చేస్తున్న నేతలు ఆ తర్వాత క్యాడర్కు అందుబాటులో ఉండటం లేదని చెబుతున్నారు. ముఖ్యంగా పార్టీని నడిపే విషయంలో హైకమాండ్ నుంచి ఎలాంటి దిశానిర్దేశం లేకపోవడంతోనే బీఆర్ఎస్ నేతలు ఇలా ఇళ్లకే పరిమితమవుతున్నారనే టాక్ కూడా వినిపిస్తోంది?. బీఆర్ఎస్? టీఆర్ఎస్గా ఉన్న సమయం నుంచి నేతలకు చేతినిండా పనిఉండేది. అధినేత కేసీఆర్ పార్టీ స్థాపించిన సమయంలో ఉద్యమించి రాష్ట్రం మొత్తం కదం తొక్కిన గులాబీ శ్రేణులు? 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చిన నుంచి 2018 వరకు దాదాపు పదేళ్లు బిజీబిజీగా ఉండేవారు. అధినేత కేసీఆర్ కూడా నేతలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో జిల్లాల్లో నిత్యం బీఆర్ఎస్ నేతల హడావుడి కనిపించేది. కానీ, అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్లో మునుపటి పోరాట పటిమ కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో హైకమాండ్కే స్పష్టమైన విధానం లేకపోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్కు ప్రత్యామ్నాయంగా ప్రతిపక్ష స్థానంలో బీఆర్ఎస్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదన్న విమర్శలు పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచీ వినిపిస్తున్నాయి. ప్రధానంగా అధినేత కేసీఆర్ ఫాం హౌస్కే పరిమితమైపోవడం? సీనియర్ నేతలు ఎవరూ పార్టీ కార్యాలయం వైపు చూడటం కూడా మానేశారంటున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే విషయంలో ఇంకో విపక్షం బీజేపీ నుంచి బీఆర్ఎస్ గట్టి సవాలే ఎదుర్కొంటోందని చెబుతున్నారు.ప్రస్తుతం హైదరాబాద్లో హీట్ పుట్టిస్తున్న హైడ్రా విషయంలో బీఆర్ఎస్ వెనకబడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో కేటీఆర్, హరీశ్ రావు తప్ప మిగిలిన నేతలు ఎవరూ మాట్లాడటం లేదని అంటున్నారు. ఇక రైతు రుణమాఫీ, గ్యారెంటీల అమలు విషయంలోనూ కేటీఆర్, హరీశ్ రావు తప్ప మిగిలిన బీఆర్ఎస్ నేతలు మాటలు ఎక్కడా వినిపించడం లేదంటున్నారు. దీనివల్ల పార్టీ క్యాడర్లో అయోమయం కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల్లో ఓటమిపై చాలా నియోజకవర్గాల్లో ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదంటే బీఆర్ఎస్ పరిస్థితి ఏ విధంగా తయారైందో అర్థం చేసుకోవచ్చంటున్నారు పరిశీలకులు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా.. పోరాడితే పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు వచ్చేవని.. కానీ, అప్పుడు అస్త్రసన్యాసం చేసినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరించడం వల్ల చరిత్రలో లేనటువంటి ఓటమిని ఎదుర్కోవాల్సివచ్చిందని చెప్పుకుంటున్నారు. ఇక ఇప్పుడైనా తేరుకుని కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందాలంటే ఏం చేయాలనే అంశమై పార్టీలో చర్చ జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఐతే పిల్లి మెడలో గంట కొట్టేదెవరు అన్నట్లు అధినేత కేసీఆర్ అడుగు తీసి బయట పెట్టకపోవడం.. పార్టీ పరంగా ఏ కార్యక్రమం చేస్తే ఏం జరుగుతుందోననే అయోమయం నేతలను వెనక్కి లాగుతుందంటున్నారు. ఇదే సమయంలో గతంలో ప్రోత్సహించిన వలసలు కూడా ఇప్పుడు పార్టీని ఇబ్బందికి గురిచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. అవసరం ఉన్నా, లేకపోయినా గతంలో కాంగ్రెస్ నుంచి వలసలను ప్రోత్సహించడం.. ఎన్నికల ముందు వర్గ విభేదాలకు కారణమైందని.. ఇక అధికారం కోల్పోయిన తర్వాత సొంత పార్టీ వారితోపాటు వలస వచ్చిన నేతలు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిపోవడంతో చాలాచోట్ల పార్టీ దెబ్బతిన్నాదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ బలోపేతానికి బీఆర్ఎస్ నాయకత్వం ఎలా ముందుకు వెళుతుందనేదే ఆసక్తికరంగా మారింది

# తులం బంగారం ఎప్పుడు సారు...

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వాటిలో కొన్ని అమలు చేసి మరికొన్ని పెండింగ్లో పెట్టింది. ఒకరకంగా చెప్పాలంటే మహిళల ఓట్లతోనే పాలనా పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్, వారికి ఎన్నికల సందర్భంలో ఓ ముఖ్యమైన హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే ఆడబిడ్డల పెండ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టింది. మహాలక్ష్మి పథకం కింద రూ.లక్ష, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ రూ.4000 ఇస్తామని పలు సందర్భాల్లో హస్తం పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మిన ఆడబిడ్డలు ఆ పార్టీకి అధికారం కట్టబెడితే 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం హామీ అమలు దిశగా అడుగులు వేయలేదు. ఇటీవల డిసెంబర్ 7 తర్వాత మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నా. ఏ మూలనో మహిళలకు నమ్మశక్యం కావడం లేదు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అంటే గడిచిన 10 నెలల కాలంలో వేలాది మంది ఆడబిడ్డల వివాహాలు జరిగాయి. మరి వారందరికీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తరా అనే సందేహాలు కలుగుతున్నాయి. ఇటు నగదు, అటు బంగారం అంటే ఆర్థిక భారంతో కూడుకున్నది అని, అసలే బంగారం రేటు విపరీతంగా పెరుగుతున్నదని, వీటన్నిటిని భరిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందన్నది అనుమానమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదో మార్పు వస్తుందని.. తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆ పార్టీని గెలిపిస్తే ఇప్పుడు మొత్తానికే హామీల ఊసెత్తడం లేదని ఆడబిడ్డలు మండిపడుతున్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని చెప్పి దానినీ తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని, కేవలం ఆర్డినరీ, ఎక్స్ప్రెస్లలో తప్ప కనీసం సూపర్ లగ్జరీ బస్సుల్లో అమలు చేయడం లేదని, ఈ పథకాన్నేతూతూ మంత్రంగా అమలు చేస్తున్న కాంగ్రెస్.. ఆర్థికంగా మరింత భారమయ్యే పథకాలను అమలు చేస్తుందా? అని పెదవి విరుస్తున్నారు. అసలే ఆడబిడ్డల పెళ్ళంటే ఆర్థిక భారంతో కూడుకున్న వ్యవహారం. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పడం వారిలో భరోసా నింపింది. సుమారు లక్షన్నరకు పైగా వరకు ప్రభుత్వం నుంచి వస్తాయన్న నమ్మకం కుదిరింది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా మహాలక్ష్మి పథకం ఊసెత్తకపోవడం నిరుపేద తల్లిదండ్రుల్లో అసహనానికి కారణమవుతున్నది. మహాలక్ష్మి పథకంలో ఇంకో అతి ముఖ్యమైనది రూ.2500 పథకం.. దీని కోసం పేద యువతులు, గృహిణులు వేయికండ్లతో ఎదురు చూస్తున్నారు. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన యువతులు తమ తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కాకూడదని, అటు గృహిణులు ఈ పథకం తమ కుంటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసినవారు, చదువుకోని వారు ఉపాధి అవకాశాలు లేక.. ఇండ్ల నుంచి బయటకు రాలేక.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.

# ఎమ్మెల్యే జారే దత్తత గ్రామంఅభివృద్ధికి శ్రీకారం

## చెన్నాపురం గ్రామ అభివృద్ధికి రూ.1.07 కోట్లు నిధులు మంజూరు...

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా, దత్తత గ్రామమైన అశ్వారావుపేట మండలం చెన్నాపురం మారుమూల గిరిజన గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి,వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెన్నాపురం గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి పథకాలకు మొదలు పెట్టే క్రమంలో వారం రోజులు గడవక ముందే చెన్నాపురం గ్రామ అభివృద్ధికి రూ.1.07 కోట్లు నిధులు మంజూరు చేయించారు. బుధవారం ఆయన చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి సి సి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నాపురం గ్రామా న్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని సంకల్పించిన ఎమ్మెల్యే, ప్రత్యేకంగా సి సి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మొదటగా చెన్నాపురం గ్రా మంలోనే ప్రారంభిస్తామని ప్రకటించారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశలో నడిపించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను గమనించి తగిననివేదిక అందించాలని సూచించారు. ఈ విధంగా గ్రామాన్నిదత్తతతీసుకుని, వెంటనే అభివృద్ధి పనులు ప్రారం భించడం ద్వారా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఆయన చర్యలు గ్రామస్తులకు ఆశా భావం కలిగించాయి. ఈ కార్యక్రమంలోమండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం



**హైదరాబాద్ పెన్ పవర్:**
రిలయన్స్ ఫౌండేషన్ సీఎం సహాయనిధికి రూ.20 కోట్లు విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నీతా అంబానీ తరపున చెక్ ను రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేసారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి రేవంత్ రెడ్డి నివాళులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

# బ్రహ్మోత్సవాల షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:**
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు కొలువైన నేల తిరుమలలో బ్రహ్మోత్సవాల షెడ్యూల్ విడుదల అయింది. అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి టీటీడీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తుంది. అక్టోబర్ 4న ఉదయం 5:45 గంటలకు ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహనసేవలు ప్రారంభమవుతాయి. రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 12న రాత్రి 10:30 గంటలకు ధ్వజారోహణంతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.
4న ధ్వజారోహణం, పాద సేవ వాహనం , 5న చిన్న శేష వాహనం, హంస వాహనం, 6న సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనం, 7న కల్ప వృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, 8న మోహిని అవతార వాహనం, గరుడసేవ,9న హనుమంత వాహనం, "బంగారు రథం", గజవాహనం, 10న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 11న రథోత్సవం, అశ్వ వాహనం, 12న చక్రస్నానం, ధ్వజరోహణం నిర్వహించనున్నారు.
రాకపోకలపై నిషేధం..బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కొండపైకి వచ్చే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అక్టోబర్ 7 రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8 అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం విధిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ.. ప్రత్యేక దర్శనాలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయనుంది

## గనులశాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి అరెస్ట్

## విజయవాడకు తరలింపు



**హైదరాబాద్ పెన్ పవర్:** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గనులశాఖ డైరెక్టర్గా పనిచేసిన వెంకటరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్లో గురువారం రాత్రి 9.30 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు. ఈ నెల 11న గనుల శాఖాధికారుల ఫిర్యాదుతో వెంకటరెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టంలోని సెక్షన్లతో పాటు ఐపీసీలోని నేరపూరిత మోసం,నేరపూరిత కుట్ర తదితర సెక్షన్ల కింద అభియోగాలు ఉన్నాయి. ఆయన కోసం ఏసీబీ టీమ్లు రంగంలోకి దిగాయి.. చివరికి హైదరాబాద్లో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు
ఏసీబీ నమోదు చేసిన కేసులో వెంకటరెడ్డి ఏ1గా.. అనిల్ ఆత్మారామ్ కామత్, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ (జేపీవీఎల్) ప్రతినిధి ఏ2గా ఉన్నారు. పి.అనిల్కుమార్, ప్రతిమన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధి ఏ3, ఆర్.వెంకట కృష్ణారెడ్డి, జీసీకేసీ ప్రాజెక్ట్స్ అండ్ వర్క్స్ ప్రతినిధి ఏ4గా ఏసీబీ కేసు నమోదు చేసింది. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ (జేపీవీఎల్) ఏ5గా.. ప్రతిమన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్ ఏ6గా చేర్చారు. జీసీకేసీ ప్రాజెక్ట్స్ అండ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏ7లతో పాటు ఇతరులు నిందితులుగా ఉన్నారు.
గత ప్రభుత్వ హయాంలో ఇసుక విధానంలో ఏకంగా రూ.2,566 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ దర్యాప్తులో తేలింది. కీలక ఆధారాలు లభించడంతో ఆయన్ను అరెస్టు చేశారు.

## మంత్రి పొంగులేటి నివాసంలో ఈడీ సోదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు శుక్రవారం జరిగాయి. ఢిల్లీ నుంచి వచ్చిన 16 బృందాలు, ఏకకాలంలో 16 చోట్ల సోదాలు జరిపాయి. తెల్లవారుజామునుండి మంత్రి పొంగులేటి, అనుచరులు, వ్యాపార సంస్థల్లో ఈడీ సోదాలు జరిగాయి. జూబ్లీహిల్స్ పొంగులేటి ఇంటి వద్ద సీఆర్పీఎఫ్ బలగాలను ఉంచి సోదాలు నిర్వహించారు. గత ఎన్నికల సమయంలోను పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు నిర్వహించింది. గతంలోనూ ఈడీ రైడ్స్ పై పొంగులేటి ముందే ఊహించి చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఈడీ రైడ్స్ పై ఇంకా పొంగులేటి స్పందించలేదు. హిమాయత్ సాగర్, ఫామ్ హౌస్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఈడీ రైడ్స్ కొనసాగుతునన్నాయి

## తిరుమలను రాజకీయ క్షేత్రంగా మార్చకండి

**హైదరాబాద్ పెన్ పవర్:**
హిందువుల ఆధ్యాత్మిక రాజధాని తిరుమల. ఈ క్షేత్ర వైభవాన్ని కాపాడి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందిని బీజేపీ నేత భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. దేవస్థానంలో ఉన్న నియమనిబంధనలు ఎవరైనా పాటించాల్సిందే. అన్యమతస్థులూ డిక్లరేషన్ ఇచ్చి శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. రాజకీయ క్షేత్రంగా మార్చకుండా, ఆధ్యాత్మిక చింతన మాత్రమే పెంపొందించాలి. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు హరికొలువు, ఆనంద నిలయం పుస్తకాలు పంపిస్తున్నాం. తద్వారా శ్రీవారి ఆలయంలో జరిగే కైంకర్యాలు విశేషాలు తెలుసుకోవాలని కోరుతున్నా నని అన్నారు.

## పీఏసీఎస్ భేటీలో రైతుల ఆందోళన

హైదరాబాద్ పెన్ పవర్:ఏకామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో రైతులు ఆందోళన చేశారు. రైతులు చైర్మన్ గాంధీ, కార్యదర్శి విఠల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. కొంత సేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. చైర్మన్, కార్యదర్శి రైస్ మిల్లర్ల తో కుమ్మక్కై ధాన్యం కొనుగోలు లో అవినీతికి పాల్పడ్డరని రైతులు ఆరోపించారు.

## బస్సు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు



హైదరాబాద్ పెన్ పవర్:ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం సీతారామపురం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదు నుండి సత్తుపల్లి చింతలపూడి మీదుగా చెక్కపల్లి వెళుతున్న శ్రీ కె.వి.ఆర్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, నాసిక్ నుండి వైజాగ్ వెళుతున్న ఉల్లిపాయల లోడ్ లారీని ఓవర్టేక్ చేస్తూ ఉండగా, బస్సు లారీ వెనుక ఢీ కొట్టింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. అందరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.
క్షతగాత్రులను చికిత్స కోసం పెనుబల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ముగ్గురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గంజాయి బ్యాగులను వదిలేసిన వ్యక్తులు




హైదరాబాద్ పెన్ పవర్:ఉంగుటూరు మండలం తేల్లప్రోలు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు గంజాయితో బ్యాగులు వదిలి పారిపోయారు. గంజాయి బ్యాగులతో ఏలూరు వైపు నుంచి విజయవాడ వస్తుండగా పోలీసులను చూసి గంజాయి రవాణా చేసే బ్యాచ్ పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆత్కూరు పోలీసులు ఒక స్కూటీ, ఫోన్, రెండు గంజాయి బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి బ్యాగులు వదిలి పారిపోయిన వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు.....

## వైసిపి ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్ పెన్ పవర్: తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకు కాలినడక అలిపిరి నుంచి జగన్ నడకమార్గంలో తిరుమల బయల్దేరారు. జగన్తో పాటు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వెంట నడుస్తున్నారు. ఇందులో భాగంగా ఆదోని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ ను తిరుమలలో జగన్ చేపడుతున్న కాలినడక యాత్రకు వెళ్లకుండా ముందుగానే ఇంటి వద్దనే పోలీసులు వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేశారు,

# డాక్యుమెంట్ రైటర్లతో సబ్ రిజిస్ట్రార్ల కుమ్మక్కు

### చిన్న చిన్న కారణాలు చూపి దండిగా వసూళ్లు

### వేలల్లో నాకు వందల్లో మీకు అంటూ సబ్ రిజిస్టర్ల వ్యవహారం

### పట్టించుకోని రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు




హైదరాబాద్ పెన్ పవర్: గింజోటి నాటితే మొక్కోటి మొలుస్తదా" అన్న చందంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని సబ్ రిజిస్టర్ల పరిస్థితి తయారయిందని జిల్లా ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు... ఇక్కడి వాళ్ళు అక్కడికి అక్కడి వాళ్ళు ఇక్కడికి మారినంత మాత్రాన అవినీతి పనులు జరగకుండా పోతాయా అన్న అపోహలను నిజం చేస్తూ సబ్ రిజిస్టర్ల వ్యవహారం కొనసాగుతుందని ప్రజలు వింతగా చర్చించుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో పారదర్శకమైన విధంగా ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన బదిలీల ప్రక్రియ క్షేత్రస్థాయిలో అబాసు పాలవుతుందన్న విమర్శలు జిల్లాలో జోరుగా వినిపిస్తున్నాయి. జులై చివరి వారంలో తెలంగాణ వ్యాప్తంగా స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో బదిలీల ప్రక్రియ జరిగింది.అ బదిలీల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో పనిచేసిన సబ్ రిజిస్టర్లను ప్రభుత్వం ఖమ్మం తోపాటు ఇతర జిల్లాలకు బదిలీ చేసింది. అక్కడివారిని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు బదిలీపై తెచ్చిన ఫలితం ఏమీ లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతర జిల్లాల నుండి వచ్చి వరంగల్ జిల్లాలో సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో కుమ్మక్కై పనిచేస్తున్నట్లు సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నేరుగా సబ్ రిజిస్టర్లు డాక్యుమెంట్ రైటర్ ను పిలిపించి తనకు వేళల్లో మామూలు ఇచ్చి వందల్లో తీసుకోవాలని చర్చించడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. సబ్ రిజిస్టర్ వ్యవహారంతో ఇటు కార్యాలయ సిబ్బంది డాక్యుమెంట్ రైటర్లు ఏం చేయాలో పరిస్థితులు ఉన్నాయని తలలు పట్టుకుంటున్నారు.ఇతర జిల్లాల నుండి వరంగల్ జిల్లాలో విధులను నిర్వహిస్తున్నామన్న జ్యాసే లేకుండా సబ్ రిజిస్టర్లు అవినీతి పనులకు తెగబడుటంతో ప్రజలు విస్తుపోతున్న పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారి పట్ల సబ్ రిజిస్టర్లు చిన్న చిన్న కారణాలు చూపి వేలల్లో మామూళ్లు డిమాండ్ చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. సబ్ రిజిస్టర్లు అవినీతికి తెగబడటంతో వాటికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వివిధ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ తతంగం జరుగుతున్న స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు చోద్యంగా వ్యవహరించడంపై ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అవుతుంది.కార్యాలయంలో జరుగుతున్న అవినీతి పనులపై రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోన్నట్లయితే వారు చేసే పనుల్లో ఉన్నతాధికారులకు వాటా ఉంటుందన్న అపోహలు నిజం కావచ్చునున్న అనుమానాలకు బలం చేకూరినట్టు అవుతుందని ప్రజలు అనుకుంటున్నారు.

# స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

### కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

హైదరాబాద్ పెన్ పవర్: కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు.స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న ఆయన జన్మించారని,1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967,1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారన్నారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు . ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సూపరిండెంట్ ఇంద్ర సేనా రెడ్డి , మనోజ్ కుమార్ , సంధ్య , సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత



**హైదరాబాద్ పెన్ పవర్:**సింగరేణి సంస్థ రామగిరి కాలనీ పరిధిలోని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన 27 మంది డిపెండెంట్లకు శుక్రవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు.

ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. విధులకు క్రమం తప్పకుండా హాజరవుతూ, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం బి.సత్యనారాయణ, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, సీనియర్ పి.ఓ పి.రాజేశం, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జీ-3 డ ఎ.పి.ఎ ఏరియాలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**హైదరాబాద్ పెన్ పవర్:** సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్థానిక జి.యం. కార్యాలయ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు× ముఖ్య అథితులుగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో పాల్గొనడమే కాకుండా, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొన్నారన్నారు. 1952 సంవత్సరంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నికై, 1971 వరకు కొనసాగారని అన్నారు. వారు నిఖార్సయిన తెలంగాణ వాది అని, అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత గల రాజకీయ వేత్త అని కొనియాడారు. రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆ గొప్ప నాయకుడి జీవితాన్ని మనమందరం స్ఫూర్తిగా తీసుకొని సంస్థ అభివృద్ధితో పాటు, తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎం బి.సత్యనారాయణ, అధికారులు పి.రాజారెడ్డి, పి.డి.సుధాకర్, డి.జనార్ధన రెడ్డి, కె.ఐలయ్య, గుర్రం శ్రీహరి, రాజేంద్రప్రసాద్, రాజేశ్వరి, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకు కలిసికట్టుగా పని చేద్దాం..!

**సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు**



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతుల శ్రేయస్సు కొరకు కలిసికట్టుగా పని చేద్దామని కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అన్నారు.

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పీ. ఏ. సీ. ఎస్ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై సమిక్ష జరిపారు. అనంతరం పీ. ఏ. సీ. ఎస్ లో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఇందులో 560 మంది రైతులకు రుణమాఫీ రూ, 3కోట్ల 95 లక్షల 45 వేల 81 లు జరిగిందన్నారు. అలాగే రుణమాఫీయైన 468 మంది రైతులకు రూ, 3 కోట్ల 62 లక్షల 71 వేల రూపాయలు రుణం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కొత్తగా 103 మంది రైతులకు రూ, 80 లక్షల 59 వేల రుణం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే దీర్ఘకాలిక రుణాలు రూ, 51,40,000 ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే ఫెర్టిలైజర్ 5976 బస్తాలు యూరియా డి.ఎ.పి 17 లక్షల 805 అమ్మడం జరిగిందని స్పష్టం చేశారు. వేసంగిలో 1,39,820 క్వింటాల్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు వైనాల రాజు, గుండేటి శ్రీ మూర్తి, వరాల నర్సింగం, ఊదరి నరేష్, అడవాల చంద్రయ్య, బానోతులక్ష్మి, సిబ్బంది రేగుల కుమార్, ఎస్ కే సాబీర్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బస్సులు ఢీ?.డ్రైవర్ మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** నర్సాపూర్, సంగారెడ్డి రహదారి ఎల్లమ్మగుడి సమీపంలో బీవీఆర్ఐటీ కళాశాలకు చెందిన రెండు బస్సులు ఢీకొన్నాయి. ఘటనలో పదిమంది విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఒక బస్సు డ్రైవర్ అక్కక్కడికక్కడే మృతి చెందాడు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో నాలుగు కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మంత్రాల నేపంతో వృద్ధుడి దారుణ హత్య



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇనుగుర్తి మండలం చిన్నముప్పారంలో దారుణం జరిగింది. మంత్రాల నేపంతో వృద్ధున్ని ఒక యువకుడు దారుణంగా హత్య చేసాడు. గ్రామంలో మల్లం యాకయ్య అనే వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడని రాజు చెట్టుకు కట్టేసి కొట్టి చంపాడు. అడ్డుకోబోయిన చుట్టుపక్కలవారిని బెదిరించాడు. స్థానికులు రాజును తాళ్ళతో కట్టేసి పోలీసులకు అప్పగించారు.

## అక్టోబరు 24 వరకు తిరుపతిలో ఆంక్షలు: ఎస్పీ సుబ్బారాయుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అక్టోబరు 24 వరకు(నెలరోజులపాటు) ఆంక్షలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ తిరుమల పర్యటన దృష్ట్యా జిల్లాలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమల్లో ఉందని తెలిపారు. ఇవాళ పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలకు పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చారు. ర్యాలీలు, సభలు, భేటీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు

## స్వచ్ఛత అందరి బాధ్యత. ఆర్.జి-3, జి.ఎం

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 02 నుండి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమ విదివిధానాల పై గురువారం జి.ఎం కార్యలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంభందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్దతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగు తుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో సెప్టెంబర్ 16 నుండి 30 సెప్టెంబర్ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేది వరకు గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు మరియు తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ బద్రపరచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలు సలహాలు,సూచించనలు ఇచ్చారు.

# 29న మాల ఆత్మగౌరవ సదస్సు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈనెల 29న ఎన్టీపీసీ లక్ష్మీ నరసింహ గార్డెన్ లో మాల కుల బంధువులు, ఉద్యోగుల ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేసినట్లు తెలంగాణ మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బుద్దం డానియల్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాల కుల బంధువులు, ఉద్యోగులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో వివిధ డిమాండ్లపై చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కె ఆర్ నాగరాజు, మేడిపల్లి సత్యం, మాల వర్గానికి చెందిన ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల వెంకటస్వామి, కూడె అంజయ్య, సంయుక్త కార్యదర్శి ముడుసు లక్ష్మన్, కోశాధికారి కోడి సంజీవ్ రావు, కనుమల్ల కొమురయ్య, దుస్స అశోక్ కుమార్, పండుగ భాను తేజ, గుడిసెల భీంసేన్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఒకే కాలేజీకి చెందిన రెండు కాలేజీ బస్సుల ఢీ... ఒకరి మృతి, 20 మంది విద్యార్థులకు గాయాలు

### ఆటోను తప్పించే ప్రయత్నంలో మరో బస్సును ఢీకొట్టిన వైనం

### పటాన్‌చెరుకు చెందిన బస్సు డ్రైవర్ నాగరాజు మృతి

### మరో డ్రైవర్ పరిస్థితి విషమం

### నర్సాపూర్-సంగారెడ్డి రోడ్డుపై 4 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో రెండు కాలేజీ బస్సులు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, 20 మంది గాయపడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో జరిగిందీ ఘటన. బస్సులు రెండూ బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)కి చెందినవే కావడం గమనార్హం. నగర శివారులోని క్లాసిక్ గార్డెన్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. రెండు బస్సుల డ్రైవర్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్యాబిన్‌లో చిక్కుకుపోయిన వారిని బయటకు తీసేందుకు పోలీసులు, స్థానికులు ఎంతగానో కష్టపడాల్సి వచ్చింది. వారిని వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. అతడిని పటాన్‌చెరుకు చెందిన నాగరాజుగా గుర్తించారు. మరో డ్రైవర్ యాదగిరి పరిస్థితి విషమంగా ఉంది. రెండు బస్సుల్లోని దాదాపు 20 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయాల నుంచి రక్తం కారుతున్న విద్యార్థులను అంబులెన్సుల్లో హైదరాబాద్, నర్సాపూర్, సంగారెడ్డి ఆసుపత్రులకు తరలించారు. ఆటోరిక్షాను తప్పించే ప్రయత్నంలో ఓ డ్రైవర్ బస్సును పక్కకి తిప్పడంతో మరో బస్సును ఢీకొట్టినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనతో నర్సాపూర్–సంగారెడ్డి రహదారిపై నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు జేసీబీలతో బస్సులను అక్కడి నుంచి తొలగించారు.

# ఉల్లి కిలో 70 రూపాయలు.. నెల రోజుల్లోనే డబుల్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉల్లి ధరలు మళ్ళీ పెరిగాయి... నెల కిందట రూ. 25 నుండి రూ. 30వరకు ఉన్న కిలో ఉల్లి ఇప్పుడు ఏకంగా రూ. 70కి పెరిగింది. రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 50 నుండి రూ. 60గా ఉంది. నెలరోజుల్లోనే రెట్టింపైన ఉల్లి ధరలు చూసి సామాన్యుడు ఉల్లిపాయలు కొనాలంటేనే ఆలోచించే పరిస్థితి తలెత్తింది. ఉల్లి ధరలు అమాంతం పెరిగిన క్రమంలో అమ్మకాలు కూడా పడిపోయినట్లు తెలుస్తోంది. పెరిగిన ధరల కారణంగా చాలామంది ఉల్లి కొనుగోలు కూడా తగ్గించారని అంటున్నారు.

**ఉల్లి ధరలు పెరగటానికి కారణాలు**

ఇటీవల తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు ఉల్లి పంట దెబ్బ తినటం.. సప్లై – డిమాండ్ మధ్య తేడా పెరగటమే ఉల్లి ధరలు పెరగటానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. భారీ వర్షాలకు పంట దెబ్బతినటం వల్ల హైదరాబాద్ లోని మలక్ పేట్, బోయిన్ పల్లి, మూసాపేట్, గుడి మల్కాపూర్ వంటి ప్రధాన మార్కెట్లలో ఉల్లి కొరత ఏర్పడింది. ఉల్లి ధరలు పెరగటం హోటల్స్, రెస్టారెంట్స్ పై ప్రభావం చూపుతోంది. చాలా రెస్టారెంట్లలో కస్టమర్లకు ఆనియన్స్ ఇవ్వటం ఆపేశారు. " నో ఆనియన్స్.. ప్లీజ్ కో ఆపరేట్ " అన్న పోస్టర్లు చాలా రెస్టారెంట్లలో దర్శనమిస్తున్నాయి. అయితే.. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన క్రమంలో ఉల్లి ధరలు ఇంకెంత పెరుగుతాయోనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు.

# హైదరాబాద్ నుంచి అయోధ్యకు విమాన సర్వీసులు




- అయోధ్యతో పాటు కాన్పూర్, ప్రయాగ్‌రాజ్, ఆగ్రా ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభం
- హైదరాబాద్-కాన్పూర్, హైదరాబాద్-అయోధ్య మధ్య వారానికి నాలుగు రోజులు సర్వీసులు
- హైదరాబాద్-ప్రయాగ్‌రాజ్, హైదరాబాద్-ఆగ్రా మధ్య వారానికి మూడు రోజుల సర్వీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నుంచి అయోధ్యకు విమాన సర్వీసులు ఈరోజు ప్రారంభమవుతున్నాయి. అయోధ్యతో పాటు కాన్పూర్, ప్రయాగ్‌రాజ్, ఆగ్రా ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభమవుతున్నాయి. ఈరోజు నుంచి హైదరాబాద్–కాన్పూర్, హైదరాబాద్–అయోధ్య మధ్య వారానికి నాలుగు రోజుల పాటు సర్వీసును నడపనున్నారు. రేపటి నుంచి హైదరాబాద్–ప్రయాగ్‌రాజ్, హైదరాబాద్–ఆగ్రా మధ్య వారానికి మూడు రోజుల సర్వీసును ప్రారంభించనున్నారు. తెలంగాణ రాజధాని నుంచి ఒక్క నెలలోనే ఏడు విమాన సర్వీసులు ప్రారంభం కావడంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కొత్త విమాన సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మ్యూజిక్ డైరెక్టర్ కొడుకుని కాలేజ్‌లో చెవి కొరికి ర్యాగింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కొడుకుపై సీనియర్ విద్యార్థి ర్యాగింగ్ చేశారు. సంగీత దర్శకుడు ఆర్ పీ పట్నాయక్ కుమారుడు శంకర్ పల్లి లోని %×జఖీూ×% యూనివర్సిటీ లో ఎంబీఏ థర్డ్ ఈయర్ చదువుతున్నాడు. అదే కాలేజ్ కు చెందిన సీనియర్ స్టూడెంట్ శ్యామ్ అతన్ని ర్యాగింగ్ చేశారు. ఈ విషయాన్ని వైష్ణవ్ యూనివర్సిటి యాజమాన్యానికి కంప్లైయింట్ చేశారు. తనపైనే కంప్లైయింట్ చేస్తావా.. అని శ్యామ్ బస్ లో వైష్ణవ్ తో గొడవ పడ్డాడు. ఆవేశంలో శ్యామ్, వైష్ణవ్ చెవి కొరికగా.. రక్తస్రావం అయ్యింది. దీంతో తన కొడుకు వైష్ణవ్ ని కాలేజ్ లో ర్యాగింగ్ చేశారని ఆర్ పీ పట్నాయక్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి శ్యాంపై రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.